సాక్షి
అనకాపల్లి

శుక్రవారం । 10 । మే । 2024

అప్పన్న నిజరూప దర్శనం నేడు



భక్తులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే అప్పన్న చందనోత్సవానికి శుక్రవారం జరగనుంది. ఏడాది పొడవునా చందనపూతతో దర్శనమిచ్చే స్వామిని నిజరూపంలో దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలిరానున్నారు. చందనోత్సవానికి ఈసారి లక్ష మంది భక్తులు వస్తారని జిల్లా యంత్రాంగం అంచనా వేసింది. 8లో

న్యూస్‌రీల్

ప్రయాణికుల సౌకర్యార్థం వేసవి రైళ్లు

తాటిచెట్లపాలెం: ప్రయాణికుల సౌకర్యార్థం ఆయా ప్రాంతాలకు సమ్మర్‌స్పెషల్ రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సందీప్ తెలిపారు. విశాఖ-చెన్నై ఎగ్మోర్ (08577)సమ్మర్ స్పెషల్ ప్రతీ సోమవారాల్లో సాయంత్రం 5.35 గంటలకు విశాఖలో బయల్దేరి మరుసటిరోజు ఉదయం 8.45గంటలకు చెన్నై ఎగ్మోర్ చేరుకుంటుంది. ఈ స్పెషల్ రైలు జూన్ 24వ తేదీ వరకు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో చెన్నై ఎగ్మోర్- విశాఖ(08578)సమ్మర్ స్పెషల్ ప్రతీ మంగళవారాల్లో ఉదయం 10.30 గంటలకు చెన్నై ఎగ్మోర్‌లో బయల్దేరి బుధవారం తెల్లవారు 1 గంటకు విశాఖ చేరుకుంటుంది. ఈ స్పెషల్ రైళ్లు జూన్ 25వ తేదీ వరకు నడుస్తాయి. పూనే-భువనేశ్వర్(01047) సమ్మర్‌స్పెషల్ మే11న ఉదయం 11.30గంటలకు పూనేలో బయల్దేరి మరుసటిరోజు ఉదయం 9.50గంటలకు విశాఖ చేరుకుని, 10.10గంటలకు బయల్దేరి అదేరోజు సాయంత్రం 4.45గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో భువనేశ్వర్-పూణే (01048) సమ్మర్‌స్పెషల్ మే 12వ తేదీన రాత్రి 9.25గంటలకు భువనేశ్వర్‌లో బయల్దేరి మరుసటిరోజు తెల్లవారు 3.50గంటలకు విశాఖ చేరుకుని, 4.10 గంటలకు బయల్దేరి మంళవారం ఉదయం 5.30 గంటలకు పూనే చేరుకుంటుంది.

21న వృక్ష శాస్త్రంలో జాతీయ సదస్సు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగంలో ఈ నెల 21న నిర్వహించనున్న జాతీయ సదస్సు 'ఇంపాక్ట్ ఆఫ్ క్లైమేట్ చేంజ్ అండ్ ఎకోటూరిజం ఆన్ బయోడైవర్సిటీ'పోస్టర్‌ని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి గురువారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య సంధ్యాదీపిక, ఆచార్య ఎస్.బి.పడాల్, ఆచార్య పి.కె.రత్నకుమార్, ఆచార్య బలరాం పడాల్, డాక్టర్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకే ముస్లింల మద్దతు
ఆత్మీయ సమావేశంలో మత పెద్దలు 8లో


మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడి కుటుంబ సభ్యులు ఖనిజ సంపదను దోచుకున్నారు. అడ్డు వచ్చిన అధికారులను బెదిరించి దారికి తెచ్చుకోవడం.. అనుమతులు సంపాదించడం వారి నైజం. అనుమతులు రద్దు చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలిచ్చినా అమలు కాలేదు. అయ్యన్న కుమారులు చేతివాటం ప్రదర్శిస్తూ అధికారులను తనకు అనుకూలంగా మార్చుకున్నారు. లేటరైట్ తవ్వకాలను వ్యతిరేకించిన గిరిజనులపై తప్పుడు కేసులు పెట్టించి, వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. భూము లు, స్థలాల ఆక్రమణలోనూ చేతివాటం ప్రదర్శించారు. వారికి తండ్రి దన్నుగా నిలిచారు.



• అయ్యన్న జమానాలో అక్రమాలు.. ఆక్రమణలు

ఉల్లంఘనులు

- లేటరైట్‌ను దోపిడీ చేసిన మాజీ మంత్రి కుటుంబికులు
- రూ.వేల కోట్లు వెనకేసుకున్న అయ్యన్న తనయులు
- పంట కాలువ కబ్జా చేసి అక్రమ నిర్మాణం



లేటరైట్ నిల్వలు (ఫైల్)

సాక్షి, అనకాపల్లి: విశాఖ మన్యంలో **బాక్సైట్ తర్వాత** అత్యంత విలువైన ఖనిజం లేట**రైట్. నాతవరం** మండలంలో సరుగుడు పంచాయ**తీలోని సుందర**కోట, అసనగిరి, బమిడికలొద్ది, **తొరడ ప్రాంతాల్లో** వేల హెక్టార్లలో ఈ ఖనిజం విస్తరించి ఉంది. దీనిని దక్కించుకోవాలంటే అయ్యన్నపాత్రుడు తనయుడి అండదండలుండాలి. లేకుంటే అనుమతులు రద్దు చేయించేవారు. అనుకూలంగా లేనివారిపై కేసులు బనాయించేవారు. నాతవరం మండలంలోని వేల హెక్టార్లలో లేటరైట్ ఖనిజ నిక్షేపాలున్నాయి. లేటరైట్ మాఫియాకు బినామీలైన సింగం భవానీ పేరిట 5 హెక్టార్లు, కిలో లోవరాజు పేరిట 35 హెక్టార్లలో లేటరైట్ తవ్వకాలకు ప్రభుత్వ అనుమతులు పొందారు. చట్టంలో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని మంత్రి తనయుడు, కాకినాడకు చెందిన అబ్బాయిరెడ్డి, బుజ్జి, తోట నవీన్, శ్రీనివాస్ అలియాస్ నల్ల శ్రీను ఏకమై లేటరైట్ తవ్వకాలు చేపట్టారు. రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్ల విలువైన ఖనిజాన్ని అమ్మి సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో అనుమతులు రద్దు చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారాన్ని అడ్డు పెట్టుకుని నిరాటంకంగా తవ్వకాలు సాగించారు.

యథేచ్ఛగా దందాలు

బమిడికలొద్ది ఏరియాలో 110 హెక్టార్ల లీజుదారుడైన జర్తా లక్ష్మణరావు బినామీదారుడిని 80 శాతం వాటా ఇవ్వాలని అయ్యన్నపాత్రుడి తనయుడు విజయ్ అప్పట్లో డిమాండ్ చేశాడు. దీనికి ఆయన నిరాకరించాడు. దీంతో వారి మైనింగ్ లీజును ఎలాగైనా రద్దు చేయించాలని.. మైనింగ్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని ప్రస్తుత ఎంపీపీ, అప్పటి సరుగుడు పంచాయతీ సర్పంచ్ సాగిన లక్ష్మణమూర్తిపై విజయ్ ఒత్తిడి తీసుకొచ్చాడు. తనను ఒత్తిడికి గురి చేస్తున్నారని ఎంపీపీ లక్ష్మణమూర్తి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సరుగుడు పంచాయతీలో జర్తా లక్ష్మణరావు మైనింగ్‌కు ఇచ్చిన పంచాయతీ తీర్మానం సరైనది కాదని, రికార్డులు తారుమారు చేశారని అప్పట్లో మంత్రిగా ఉన్న అయ్యన్నపాత్రుడు పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు చేయటమే కాకుండా విచారణ చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. తీర్మానానికి రెండు పుస్తకాలు వినియోగించటమే కాకుండా కొన్ని పొరపాట్లు చేశారని పంచాయతీ**రాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శికి విచారణ అధికారులు నివేదించారు. ఆ రోజు చేసిన తీర్మానాలన్నింటినీ రద్దు చేయాలని జిల్లా కలెక్టర్‌కు పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలిచ్చారు. అప్పటి కలెక్టర్ యువరాజ్ సైతం సరుగుడు ప్రాంతంలో మైనింగ్** జరగకుండా చూడాలని తొమ్మిది శాఖల అధికారులకు ఆదేశాలు ఇస్తూ జీవో జారీ చేశారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని సింగం భవానీ పేరిట ఉన్న 5 హెక్టార్లలో అనధికార మైనింగ్ తవ్వకాలు జరిపారు. వేల కోట్ల విలువైన ఖనిజాన్ని అయ్యన్నపాత్రుడి తనయుడు, బినామీలు లూటీ చేశారు.

ఇరిగేషన్ పంట కాలువ కబ్జా

నర్సీపట్నం శివపురంలో 10 అడుగుల ఇరిగేషన్ పంట కాలువను కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేశారని అధికారులు గుర్తించారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఆక్రమణను తొలగించమని నోటీసులిచ్చినా అయ్యన్నపాత్రుడు స్పందించలేదు. దీంతో 2022 జూన్ 20న అక్రమ నిర్మాణాన్ని కూలగొట్టేందుకు యంత్రాలతో అధికారులు అయ్యన్నపాత్రుడు నివాసానికి చేరుకున్నారు. అక్రమ కట్టడాన్ని కూల్చివేస్తుండగా అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. పొక్లెయిన్ **ఆపరేటర్లను బెదిరించడంతో అతను పొక్లె**యిన్‌ని **వదిలి వెళ్లిపోయాడు. టీడీపీ కార్యకర్తలు** భారీ **ఎత్తున చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం** చోటు చేసుకుంది. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌పై దాడి చేసి, అతని చేతిలో కెమెరా లాక్కున్నారు. అయ్యన్నపాత్రుడి తనయుడు రాజేష్ జాయింట్ సర్వే చేయించి ఆక్రమణలు నిరూపిస్తే తామే తొలగిస్తామని అప్పటి ఆర్డీవో గోవిందరావుకు వినతి పత్రం అందజేశారు. ఆర్డీవో ఆదేశాలతో రెవెన్యూ అధికారులు రీసర్వే చేపట్టారు. సర్వే చేస్తుండగా టీడీపీ కార్యకర్తలు సర్వేను అడ్డుకుని రికార్డులు పట్టుకుపోయారు. పోలీసులు హెచ్చరించడంతో సర్వే రికార్డులను తిరిగి అప్పగించారు. టీడీపీ కార్యకర్తలు పొక్లెయిన్ అద్దాలు పగలగొట్టడంతోపాటు టైర్లలో గాలీ తీసేశారు. ఇప్పటికీ అది అయ్యన్నపాత్రుడి నివాసం వద్ద ఉత్సవ విగ్రహంలా దర్శనమిస్తుంది. గొడవ జరుగుతుండగానే అయ్యన్నపాత్రుడు కోర్టును ఆశ్రయించి అదే రోజు సాయంత్రానికి కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఈ వివాదం కోర్టులో నలుగుతోంది.

సిరులతల్లికి పంచామృతాభిషేకం



దాబాగార్డెన్స్ (విశాఖ): బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో గురువారం త్రికాల పంచామృతాభిషేకం జరిపారు. ఈ సేవలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,000 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చు. ఈ ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకునే ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు బ్రాంచ్, అకౌంట్ నంబరు 060810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081లో చెల్లించవచ్చు. కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు కె. తిరుమలేశ్వరరావు, వెంపలి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయ్ దేవరకొండ సందడి



విశాఖలో సందడి చేసిన విజయ్ దేవరకొండ

కొమ్మాది : విశాఖపట్నంలో నటుడు విజయ్ దేవరకొండ సందడి చేశారు. యారాడ బీచ్ వద్ద ఆయన నటిస్తున్న ఓ సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఉదయం అక్కడ షూటింగ్ చూసుకుని సాయంత్రం నోవోటెల్‌కు చేరుకుంటున్నారు. విజయ్ దేవరకొండను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకుంటున్నారు.

ప్రతిపక్షాలకు ఓటేస్తే ఉక్కు దక్కదు





అనకాపల్లి రోడ్ షోకు హాజరైన ప్రజలు.. మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి, పక్కన మంత్రి బొత్సా, మలసాల భరత్

- అనకాపల్లి జిల్లాలో వనరులను దోచుకోవడానికే సీఎం రమేష్ పోటీ
- వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమ పథకాల కొనసాగింపు
- మళ్లీ మోసం చేయడానికి బాబు అండ్ కో వస్తోంది
- మీ లోకల్ ముత్యాలనాయుడును గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం
- అనకాపల్లి రోడ్ షోలో వైవీ సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణ

సాక్షి, అనకాపల్లి: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు యత్నిస్తున్న బీజేపీ, ఆ పార్టీతో జత కట్టిన టీడీపీ, జనసేనలకు ఓట్లు వేస్తే ఉక్కు కర్మాగారం అమ్మకానికి మద్దతు పలికినట్టేనని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. అనకాపల్లి టౌన్‌లోని విజయరామరాజు పేటలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామ్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వీరు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అడ్డుకోవడంతో ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించాలన్న ఆలోచనను కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతానికి పక్కన పెట్టిందని, ప్రతిపక్షాలను గెలిపిస్తే స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ 59 నెలల పాలనలో రాష్ట్రంలో రూ.2 లక్షల 70 వేల కోట్లతో సంక్షేమ పథకాలు అందించిందన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం అందించడంతో పాటు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే కాకుండా విద్యార్థులకు పౌష్టికాహారం అందించామని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలన్నారు.



కొత్తకోటలో భారీ వర్షంలోనూ కేరింతలు కొడుతున్న పార్టీ శ్రేణులు.. ప్రసంగిస్తున్న మంత్రి బొత్స, వైవీ సుబ్బారెడ్డి, చోడవరం అభ్యర్థి ధర్మశ్రీ

దొంగల ముఠాను నమ్మకండి

బీజేపీ, టీడీపీ, జనసేనలు అబద్ధపు హామీలతో మీ ముందుకు వస్తున్నాయని, 2019 ఎన్నికల ముందు ఇవే పార్టీలు 600 హామీలు ఇచ్చి అందులో ఒక్కటి కూడా నెరవేర్చలేదని గుర్తుచేశారు. రైతులకు, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ సీఎంగా జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మీ లోకల్ బూడి ముత్యాల నాయుడిని, యువకుడు, విద్యావంతుడు మలసాల భరత్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.

జగన్ హయాంలో ఆదర్శవంతమైన పాలన

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ పేదల కోసం ఒక్క అడుగు ముందుకేస్తే... సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పది అడుగులు ముందుకు వేశారని తెలిపారు. 2019 ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలుచేసి దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందించారన్నారు విద్య వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ జన్మ భూమి కమిటీలు రాజ్యమేలుతాయని చెప్పారు. బీజేపీ ఎంపీ అభ్యర్థిగా బ్యాంకర్లను దోపిడీ చేసిన సీఎం రమేష్ పోటీ చేస్తున్నారని, పొరపాటున ఈ దోపిడీదారుడికి ఓటు వేస్తే దొంగలకు మన అనకాపల్లి ప్రాంతాన్ని అప్పగించినట్టే చెప్పారు. ఇప్పటికే వెనకబడిన ఉత్తరాంధ్ర ప్రాంత వాసులం చాలా మోసపోయాం...ఇక మోసపోయే పరిస్థితి లేదని, మన ప్రాంత వాసులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ అరడజను సాఫ్ట్‌వేర్ కంపెనీలను ఏర్పాటు చేసి, యువతకు ఉపాధి కల్పిస్తానని తెలిపారు. ఎంపీ డాక్టర్ సత్యవతి, అనకాపల్లి పార్లమెంటు ఎన్నికల డిప్యూటీ పరిశీలకులు కొండా రాజీవ్, కార్పొరేటర్లు మందపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మీ రమేష్, పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, ఏపీఐడబ్ల్యూఏ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, అసెంబ్లీ పరిశీలకుడు బొడ్డేటి కాశీవిశ్వనాథం, పట్టణ మహిళావిభాగం అధ్యక్షురాలు ఎ.వి.రత్నకుమారి పాల్గొన్నారు.

నిబద్ధతతో ఎన్నికల నిర్వహణ

- కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

నర్సీపట్నం: ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అన్నారు. ఎస్పీ మురళీకృష్ణతో కలిసి గురువారం పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఏఆర్‌వోలు, ఎంపీడీవోలు, సెక్టార్, రూట్ ఆఫీసర్లు, పోలీసు సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలన్నారు. సమగ్ర పర్యవేక్షణ ఎంతో కీలకమన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్ల రాకపోకలను క్రమబద్ధీకరించేలా బారికేడ్లు, లైటింగ్, మైక్ సిస్టం, ఒకే ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉంటే ఓటర్లకు సహాయపడేలా హెల్ప్‌డెస్కులు, వైద్య శిబిరం, తాగునీరు, పార్కింగ్ సదుపాయం ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ ముగిసే వరకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ మొత్తం కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ సజావుగా జరిగేందుకు పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్.వి.జయరాం, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీరాములు, డీఎస్పీ మోహన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎస్పీ మురళీకృష్ణ

క్లుప్తంగా

పాలిసెట్ విజేతకు అభినందన



రాష్ట్ర స్థాయిలో 135వ ర్యాంక్ విద్యార్థి వై.తేజ విఘ్నేష్‌ను అభినందిస్తున్న శ్రీ గౌరీ ఉపాధ్యాయ సంఘం

తుమ్మపాల : విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించి, విద్య, ఉద్యోగ అవకాశాలకు అవసరమైన పుస్తకాలను అందించడంతో పాటు, పోటీ పరీక్షలు, ప్రవేశ పరీక్షలకు ఉత్తమ ఉపాధ్యాయులతో శిక్షణ అందిస్తూ విద్యార్థులకు శ్రీగౌరీ గ్రంథాలయం బాసటగా నిలుస్తుందని శ్రీ గౌరీ ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం కార్యదర్శి కొణతాల రాజేంద్ర ప్రసాద్ అన్నారు. గ్రంథాలయంలో శ్రీగౌరీ ఉపాధ్యాయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ తరగతుల్లో శిక్షణ పొంది రాష్ట్ర స్థాయిలో 135వ ర్యాంక్ సాధించిన విద్యార్థి వై.తేజ విఘ్నేష్‌ను గురువారం అభినందించారు. మరిన్ని విజయాలు సాధించడానికి తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్లు ఆడారి గంగాధర్, బొడ్డేడ బాలకృష్ణ, బుద్ధ వీరునాయుడు, సత్యనారాయణ, శరగడం వేంకటేశ్వరరావు, కాండ్రేగుల నూకరాజు, కొణతాల హిమశేఖర్ భాస్కర్, ప్రోత్సాహకులు కొణతాల ఉమా, బుద్ధ సన్యాసినాయుడు పాల్గొన్నారు.

తులసీ దళాలంకరణలో తిరుమలేశుడు

అక్కిరెడ్డిపాలెం (విశాఖ): శీలానగర్‌లోని ఎస్టీబీఎల్ ప్రాంగణంలో కొలువైయున్న తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో గురువారం తిరుప్పావడ సేవ నిర్వహించారు. పులిహోరను రాశులుగా పోసి తిరుమలేశునికి నివేదించారు. ఈ సందర్భంగా తిరుమలేశుని తులసీ దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

ప్రచార పర్వం



జోరు వానలోనూ ప్రచారం: అభివాదం చేస్తున్న అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ



జనసంద్రం: దేవరాపల్లిలో వైఎస్సార్‌సీపీ ప్రచార ర్యాలీకి భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు



సంక్షేమ పాలనకే ఓటేయండి : యలమంచిలి మున్సిపాలిటీ యర్రవరం గ్రామంలో ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి రమణమూర్తిరాజు



అభిమాన వర్షం : నర్సీపట్నం మండలంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా పూలవర్షం కురిపిస్తున్న అభిమానులకు, ఓటర్లకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే గణేష్



అడుగులో అడుగేస్తూ... : బుచ్చెయ్యపేట మండలం పాత కొండెంపూడిలో చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీ వెంట నడుస్తున్న పార్టీ శ్రేణులు



ఫ్యాన్ గుర్తుపై ఇలా వేయాలి : పాయకరావుపేట మండలం ఈదటం గ్రామంలో ఈవీఎం ద్వారా ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు



అక్కా... ఫ్యాన్ గుర్తు మర్చిపోవద్దు : కశింకోట వారపు సంతలో చేపల వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్



మద్దతు పలకండి : అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆవరణలోని ప్రచార సమావేశంలో మాట్లాడుతున్న జైభారత్ నేషనల్ పార్టీ అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి కనిశెట్టి సురేష్‌బాబు

వైఎస్సార్‌సీపీకే ముస్లింల మద్దతు

- ఆత్మీయ సమావేశంలో మతపెద్దలు
- అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మశ్రీ



ముస్లింల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం: వైఎస్సార్‌సీపీ హయాంలోనే ముస్లింలకు మేలు జరిగిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ అన్నారు. ముస్లింల ఆత్మీయ సమావేశం గురువారం రాత్రి స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో ముస్లింలు హాజరయ్యారు. వచ్చే ఎన్నికల్లో తామంతా వైఎస్సార్‌సీపీకే మద్దతు ఇస్తున్నామని వారంతా ఏకగ్రీవంగా ప్రకటించారు. గతంలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ముస్లింలకు రిజర్వేషన్లు దక్కాయని, దీనివల్ల తమ పిల్లలు ఎంతో ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ముస్లింలకు మరింత మేలు జరిగిందన్నారు. అనేక సంక్షేమ, ప్రోత్సాహక పథకాలు తమకు అందించారని, ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఆయన రుణం తీర్చుకుంటామని ముక్తకంఠంతో అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ కుల, మతాలనే తారతమ్యం లేకుండా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన అందించారన్నారు. మౌలాలకు గౌరవ వేతనం, వైఎస్సార్ షాదీ తోఫా, వంటి అనేక పథకాలు అందించారన్నారు. ముస్లిం కార్పొరేషన్ పెట్టి ఎందరికో సహాయం అందించారన్నారు.

చోడవరంలో ముస్లింల సంక్షేమ భవనం నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఇందు కోసం 50 సెంట్లు స్థలంతోపాటు భవన నిర్మాణానికి రూ. 25 లక్షలు సమకూర్చుతానన్నారు. జగన్ మోహన్‌రెడ్డి పాలన రానున్న రోజుల్లోనూ అందాలంటే అంతా వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ముస్లిం సంఘ ఉమ్మడి జిల్లా ప్రతినిధి నూరుద్దీన్, ఆలీ, షేక్ రెమహాన్, నూర్ బాషా, షేక్ షరీఫ్, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ముస్లింలు

ఇండియా కూటమితోనే విశాఖ ఉక్కుకు రక్షణ

- సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

గాజువాక : సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే దేశం, రాష్ట్రంతోపాటు విశాఖ ఉక్కుకు మేలు జరుగుతుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు అన్నారు. గాజువాకలో గురువారం ఆయన మాట్లాడుతూ దేశానికి, రాష్ట్రానికి మేలు చేసేలా, స్టీల్‌ప్లాంట్‌కు ప్రత్యేకమైన మార్గాన్ని ఇండియా కూటమి మాత్రమే చూపిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవాన్ని బతికించాలంటే బీజేపీ కూటమిగాని, వైఎస్సార్‌సీపీ గాని గెలవకూడదన్నారు. స్టీల్‌ప్లాంట్ పోరాటాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాలంటే గాజువాక ఎమ్మెల్యేగా సీపీఎం అభ్యర్థి జగ్గునాయుడు, విశాఖ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి సత్యారెడ్డి గెలవాలన్నారు. పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు పాల్గొన్నారు.

అప్పన్న నిజరూప దర్శనం నేడు

- ఉదయం 4 గంటల నుంచి సర్వదర్శనాలు
- రాత్రి 7 గంటల వరకే దర్శనాల క్యూల్లోకి అనుమతి
- రాత్రి 8.30 గంటలకు స్వామికి సహస్ర ఘటాభిషేకం
- అనంతరం తొలివిడత చందనం సమర్పణ




చందనంలో సుగంధ ద్రవ్యాలు కలుపుతున్న అర్చకులు, అప్పన్న నిజరూపం

సింహాచలం: సింహగిరిపై కొలువుదీరిన శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి చందనోత్సవానికి వేళయింది. ఏడాది పొడవునా చందనపూతతో దర్శనమిచ్చే స్వామిని నిజరూపంలో దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలిరానున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఒంటి గంట నుంచి ఆలయ అర్చకులు వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామివారిపై ఉన్న చందనాన్ని ఒలిచి నిజరూప భరితుడిని చేస్తారు. దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త కుటుంబసభ్యులకు తొలిదర్శనం కల్పించిన తదుపరి ఉదయం 4 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం కల్పించనున్నారు. రాత్రి 8.30 గంటల నుంచి స్వామికి సహస్ర ఘటాభిషేకం నిర్వహిస్తారు. సింహగిరిపై ఉన్న గంగధార నుంచి వైష్ణవ స్వాములు తీసుకువచ్చిన కలశాల్లోని నీటితో స్వామికి అభిషేకం చేస్తారు. అనంతరం విశేష పూజలు చేసి, స్వామికి తొలి విడతగా మూడు మణుగుల చందనాన్ని సమర్పిస్తారు.

ప్రత్యేక ఏర్పాట్లు : చందనోత్సవానికి ఈ సారి లక్ష మంది భక్తులు వస్తారని జిల్లా యంత్రాంగం అంచనా వేసింది. సర్వదర్శనంతో పాటు 300, 1000, 1500 రూపాయల దర్శనం టిక్కెట్ల క్యూలు ఏర్పాటు చేశారు. వారికి కేటాయించిన స్లాట్ల ప్రకారం దర్శనాలకు అనుమతిస్తారు. రాత్రి 7గంటలలోపు మాత్రమే సింహగిరిపై దర్శనాల క్యూల్లోకి భక్తులను అనుమతిస్తారు. అనంతరం క్యూల ప్రవేశ ద్వారాలు మూసివేసి అప్పటి వరకు క్యూల్లో ఉన్న భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. సాయంత్రం 6గంటల వరకు మాత్రమే సింహగిరిపైకి బస్సుల్లో భక్తులను అనుమతిస్తారు. ఒకేసారి 29వేల 300మంది భక్తులు వేచి ఉండేలా సింహగిరిపై 46వేల రన్నింగ్‌ఫీట్ మేర దర్శనాల క్యూలను ఏర్పాటు చేశారు. భక్తులకు నీడ కోసం ప్రస్తుతం 56వేల ఎస్ఎఫ్‌టీ మేర ఉన్న పర్మినెంట్ షెడ్లు ఉండగా.. చందనోత్సవం సందర్భంగా అదనంగా సింహగిరిపై మాడ వీధుల్లో, బస్టాండ్‌లో, ఉత్తర రాజగోపురం ఎదురుగా అదనంగా మరో 40వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీఐ షీట్లతో షెడ్లు వేశారు.

పటిష్టంగా బందోబస్తు

జీవీఎంసీ సహకారంతో మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టనున్నారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో క్యూల్లో శీతల పానీయాలు, పండ్లు, ఆహారపదార్థాలు అందించనున్నారు. కొండదిగువ ఆరు చోట్ల హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి బస్సుల్లో సింహగిరికి భక్తులను చేరుస్తారు. కలెక్టర్ మల్లికార్జున, దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో జీవీఎంసీ, ఫైర్, ఆర్టీసీ, మెడికల్ అండ్ హెల్త్, పోలీస్, ఫైర్, రెవెన్యూ తదితర శాఖల సమన్వయంతో చందనోత్సవం ఏర్పాట్లు చేశారు. నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆధ్వర్యంలో 2,590మంది సివిల్ పోలీస్, నాలుగు ప్లాటూన్ ఏఆర్, స్పెషల్ రోప్‌పార్టీలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. సింహగిరిపై అన్నిశాఖల అధికారులతో జాయింట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేశారు. గురువారం ఉదయానికే పోలీసులు సింహాచలం చేరుకోగా వారికి అధికారులు డ్యూటీలు కేటాయించారు.

చందనంలో సుగంధ ద్రవ్యాల మేళవింపు

అప్పన్న స్వామికి శుక్రవారం రాత్రి సమర్పించే మూడు మణుగుల పచ్చిచందనంలో దేవస్థానం అర్చకులు గురువారం పలు రకాల సుగంధ ద్రవ్యాలను కలిపారు. స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఇరగవరపు రమణాచార్యులు, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, అర్చకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఈవో ఆనంద్‌కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.



కొండదిగువ పాత గోశాల వద్ద హోల్డింగ్ పాయింట్



సింహగిరిపై ఏర్పాటు చేసిన దర్శనం క్యూలు

చందనోత్సవ ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ మల్లికార్జున, సీపీ రవిశంకర్ తదితరులు

సింహాచలం: సింహగిరిపై చందనోత్సవ ఏర్పాట్లను గురువారం సాయంత్రం కలెక్టర్ ఎ.మల్లికార్జున పోలీస్ కమిషనర్ రవిశంకర్, జేసీ కె.మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ, దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తితో కలిసి పరిశీలించారు. చందనోత్సవ నిర్వహణలో ఏయే శాఖల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశాలపై పరిశీలన జరిపారు. తొలుత కొండదిగువ తొలిపావంచా వద్ద ఏర్పాట్లు పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మినీ బస్సులో ప్రయాణించి కొండపైకి వెళ్లి, సింహగిరిపై దర్శన క్యూలు, బారికేడ్లు, షామియానాలు, తాగునీరు, మజ్జిగ వితరణ కేంద్రాలను పరిశీలించారు. బస్టాప్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న క్యూలైన్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై జీవీఎంసీ, పోలీసు, దేవస్థానం అధికారులకు దిశానిర్దేశం చేశారు. టిక్కెట్లు జాగ్రత్తగా స్కాన్ చేయాలని, రూ.300, 1000, 1500 క్యూలైన్లలో వచ్చే భక్తులకు సూచనలు అందించాలని చెప్పారు. అనువంశిక ధర్మకర్త దర్శనాలు, టీటీడీ దేవస్థానం నుంచి పట్టువస్త్రాలు సమర్పించే సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై దేవదాయశాఖ అధికారులకు సూచనలు చేశారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు అనౌన్స్ చేయించాలని సూచించారు. ఆలయంలోకి భక్తులు చేరుకునే మార్గాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని సీపీ పోలీసులను ఆదేశించారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరికల వెల్లువ



దేవరాపల్లి: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ



వైఎస్సార్ సీపీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు



నాతవరం: ఎ.శరభవరంలో పార్టీలోకి చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్



నాతవరం: కె.వి.శరభవరంలో వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగ గోపి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిన టీడీపీ శ్రేణులు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి రమణమూర్తిరాజు



ఎమ్మెల్యే రమణమూర్తిరాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న వాడ్రాపల్లి టీడీపీ శ్రేణులు



వైఎస్సార్‌సీపీలోకి చేరిన జనసేన నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్

దేవరాపల్లి: టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు కొనసాగుతోంది. దేవరాపల్లిలో టీడీపీకి మరో గట్టి ఎదురెబ్బ తగిలింది. ఇప్పటికే కీలకమైన పలువురు టీడీపీ నేతలు క్యూ కట్టగా, గురువారం మరో 20 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. గురువారం దేవరాపల్లిలో అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ వీరందరికీ పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు చొక్కాకుల వెంకటరమణ, గండిపడాల జగ్గారావు, దాసరి దేముడు, ఉల్లి బాషా, వరదపురెడ్డి రమణబాబు, జాగరపు రాజునాయుడు, నాళం నాయుడు, జాగరపు హరిబాబు తదితరులు ఉన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని ముక్త కంఠంతో వారంతా అన్నారు. జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, డాక్టరు వరదపురెడ్డి సింహాచలంనాయుడు, సీనియర్ నాయకులు వరదపురెడ్డి లలితనాయుడు, గండిపడాల అప్పలరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ కేవీ రమణ పాల్గొన్నారు.

3 గ్రామాల నుంచి 60 కుటుంబాలు..

పాయకరావుపేట: మండలంలో పాల్మన్‌పేట శివారు కొర్లయ్యపేటలో టీడీపీకి చెందిన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. పాల్మన్‌పేట సర్పంచ్ కోడ కోటేశ్వరరావు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ బోడిపల్లి శ్రీనుల ఆధ్వర్యంలో గురువారం వెంకటనగరం, రాజానగరం, కొర్లయ్యపేట గ్రామాలకు చెందిన 60 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు సమక్షంలో పార్టీలో చేరాయి. వీరందరికీ ఆయన పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండలాధ్యక్షుడు చిక్కాల రామారావు, మత్స్యకార నాయకులు మోసా అప్పలరాజు, బొడ్డి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

2 గ్రామాల నుంచి 35 కుటుంబాలు..

నాతవరం: మండలంలో ఎ.శరభవరంలో టీడీపీకి చెందిన 25 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. గ్రామంలో గురువారం ఎన్నికలు ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. వారందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడంతో వాటికి ఆకర్షితులై పార్టీలోకి చేరామని వారంతా అన్నారు. కె.వి.శరభవరం పంచాయతీకి చెందిన 10 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఏళ్ల తరబడి పోడు వ్యవసాయం చేసుకుంటున్న తమ హక్కు పత్రాలు రావడంతో పాటు రైతు భరోసా సాయం వస్తుందని వారంతా అన్నారు. ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, వైస్ ఎంపీపీ పైల సునీల్, పార్టీ మండలాధ్యక్షుడు నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టరు అడిగర్ల నాయుడు, ఎం.బి.పట్నం సర్పంచ్ కాళ్ల ఝాన్సీరాణి, ఎంపీటీసీ సభ్యుడు పల్లి లచ్చబాబు, నాయకులు మైనం వెంకటభాస్కర్, కర్రి వెంకటరమణ, ఎలిశెట్టి చిట్టిబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన నుంచి చేరిన యువకులు, మహిళలు

అనకాపల్లి: పట్టణంలోని 82వ వార్డు పరిధి విజయరామరాజుపేటలో ఎన్టీఆర్ ఆస్పత్రి డైరెక్టర్ మునూరు శ్రీనువాసరావు ఆధ్వర్యంలో 20 మంది జనసేన నుంచి యువకులు, మహిళలు వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం రాత్రి ఇక్కడ ఎన్నికల ప్రచార సభలో వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషిచేయాలని కోరారు. వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, పార్టీ పట్టణాధ్యక్షుడు మందపాటి జానకీ రామరాజు, పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఏవీ రత్నకుమారి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పలువురు వైఎస్సార్‌సీపీలో చేరిక

రాంబిల్లి : మండలంలో వాడనర్సాపురం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉమ్మిడి పైడిరాజు, రాష్ట్ర మత్స్య సహకార సంఘాల ఉపాధ్యక్షుడు ఉమ్మిడి అప్పలరాజు గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజువారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ విజయానికి శక్తివంచన లేకుండా పనిచేయాలని కన్నబాబు సూచించారు. ఈ డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ, వైఎస్సార్‌సీపీ నేత శ్రీనుబాబు పాల్గొన్నారు. రాజుకోడూరు శివారు ఆర్.నర్సాపురానికి చెందిన కొంతమందికి బలవంతంగా జనసేన కండువాలు వేశారని, వారంతా వైఎస్సార్‌సీపీలోనే ఉంటామని, పార్టీ విజయానికి పనిచేస్తామని చెప్పినట్టు ఎంపీటీసీ పారిపిల్లి వెంకటరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కర్రి శ్రీనివాసరావు, తుంపాల గణేష్ తెలిపారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు

మునగపాక: వాడ్రాపల్లి నుంచి పలువురు కార్యకర్తలు టీడీపీ నుంచి గురువారం సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కొయిలాడ వీరాస్వామి, కొయిలాడ బుజ్జి, మళ్ల ఈశ్వరరావు, కండిపల్లి అప్పారావు, కొయిలాడ శివ, బీరా నాగేశ్వరరావు తదితరులు పార్టీలో చేరినవారిలో ఉన్నారు. పార్టీ నేతలు పెతకంశెట్టి లీలా భాస్కరరావు, అప్పారావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

15న గౌరీపరమేశ్వరుల కల్యాణం

అనకాపల్లి: స్థానిక వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని ఈనెల 15న ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు మద్దాల కూర్మారావు, గరికి వెంకటరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అర్చకులు రేజేటి గోప అప్పలచార్యులు(చక్రవర్తి)పర్యవేక్షణలోగౌరీపరమేశ్వరుల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేరోజు తెల్లవారుజామునుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహిస్తామని పేర్కొన్నారు.

స్థిరంగా కూరగాయల ధరలు

కశింకోట: స్థానిక వారపు సంతలో గురువారం కూరగాయల ధరలు దాదాపు స్థిరంగా ఉన్నాయి. కిలో టమాటా రూ.20, ఉల్లి రూ.25, బంగాళాదుంప రూ.30, బెండ, వంగ, క్యాబేజీ రూ.40, కాకరకాయ, దొండ, క్యాబేజీ, బీట్రూట్ రూ.60 చొప్పున విక్రయించారు.

మత విద్వేషాలను సృష్టిస్తున్న బీజేపీని ఓడించాలి



మాట్లాడుతున్న గంటా శ్రీరామ్

అనకాపల్లి: దేశంలో మత విద్వేషాలను సృష్టిస్తున్న బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం మండల కమిటీ కన్వీనర్ గంటా శ్రీరామ్ అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకూ జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే ప్రజల్లో బీజేపీకి ఆదరణ తగ్గుతున్నట్టు కనిపిస్తోందని చెప్పారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రసంగించడం ద్వారా ఓట్లు పొందాలని చూస్తున్నారని దీన్ని ప్రజలందరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జిల్లాలో బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌ను ఓడించి, తరిమికొట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కాళ్ళ తేలయ్యబాబు, బుగిడి నూకప్పారావు పాల్గొన్నారు.

ఘనంగా పైడితల్లమ్మ పండగ

రోలుగుంట: స్థానిక వేలంబంద సమీపంలో పైడితల్లమ్మ పండగ గురువారం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ఆలయ ధర్మకర్త పెంటకోట పోతురాజు కుమారులు ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం సాంస్కృతికకార్యక్రమాలునిర్వహించారు.

పరిఢవిల్లిన ప్రగతి

డెవలప్‌మెంట్ వాచ్



నిర్మాణం పూర్తయిన మౌలిక సౌకర్యాల భవన సముదాయం

బౌద్ధుల ఆరాధ్య ప్రాంతంగా విలసిల్లిన బొజ్జన్న కొండ గత వైభవ ప్రాభవాన్ని పొందుతోంది..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులు, సమకూర్చిన సౌకర్యాలతో ఇక్కడ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పర్యాటక కేంద్రంగా తీర్చిద్దేందుకు ఎంపీ బి.వి.సత్యవతి కృషి చేశారు. రూ.7.5 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు. దీనికి అదనంగా ఎంపీ ల్యాడ్ నిధులు రూ.1.25 కోట్లతో జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ రోడ్డు నిర్మిస్తున్నారు. ప్రత్యేకంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి మన్నిక గల రాయిని తీసుకువచ్చి కొండ పరిసరాలలో రాతి కట్టడాలతో పనులు చేపడుతున్నారు. బొజ్జన్న కొండ, లింగాల కొండల పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు మౌలిక సౌకర్యాలు కల్పనతో బొజ్జన్నకొండ రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయి. – తుమ్మపాల



మెట్ల మార్గంలో నిర్మించిన రాతి గోడలు



రాళ్లను చెక్కుతున్న శిల్పులు



నిర్మాణంలో ఉన్న స్వాగత ద్వారం

పకడ్బందీగా ఎన్నికల విధులు



మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

• కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

యలమంచిలి రూరల్: కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సెక్టోరియల్ అధికారులు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి సూచించారు. గురువారం యలమంచిలి గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన సెక్టోరియల్ అధికారుల శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలించే దగ్గర నుంచి వాటిని తిరిగి స్ట్రాంగ్‌రూంలకు సురక్షితంగా చేర్చే వరకు సెక్టోరియల్ అధికారులదే బాధ్యత అన్నారు. వారికి మినిస్టీరియల్ అధికారాలుంటాయన్నారు. ప్రశాంతంగా,విజయవంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో పోలీసు,రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

యలమంచిలిలో పోలీసు బలగాల కవాతు

యలమంచిలి రూరల్: పట్టణంలో గురువారం సీఆర్‌పీఎఫ్ జవాన్లు కవాతు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారి, ధర్మవరం, కాకివాని వీధి, సైతారుపేట రోడ్డు, పలు ముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారుల మీదుగా కవాతు కొనసాగింది. ప్రజలంతా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పోలీసులు సూచించారు. పరవాడ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ,యలమంచిలి సీఐ షేక్ గఫూర్,ట్రైనీ ఐపీఎస్‌లు, ఎస్ఐలు పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

చంద్రబాబువి మోసపూరిత హామీలు



యర్రవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు



దిమిలిలో మాట్లాడుతున్న రమణమూర్తిరాజు

• ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు

యలమంచిలి: చంద్రబాబు మోసపూరిత హామీలిస్తున్నారని, వాటిని నమ్మవద్దని యలమంచిలి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి.రమణమూర్తిరాజు అన్నారు. గతంలో చంద్రబాబు చేసిన మోసాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలని తెలిపారు. యలమంచిలి మున్సిపాలిటీ యర్రవరంలో గురువారం ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. యర్రవరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, రోడ్లు,డ్రైనేజీలు నిర్మించామని చెప్పారు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచారంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. మహిళలు హారతులిచ్చి రమణమూర్తి రాజును దీవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదెపు గోవింద్, యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు యర్రయ్యదొర, కౌన్సిలర్ పిట్టా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి: చంద్రబాబు బూటకపు హామీలను నమ్మవద్దని, జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి. రమణమూర్తిరాజు అన్నారు.

దిమిలిలో గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతికి తావులేకుండా వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి, యలమంచిలి ఎంపీపీలు జి.శిరీషశ్రీనుబాబు, బోదెపు గోవింద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొర, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు నగిరెడ్డి మురళీకృష్ణ, డబ్బీరు కామేశ్వరరావు, బంగారు చిలుకు, ఉప్పులూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి

• ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్

అనకాపల్లి: టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోపై ప్రజలకు నమ్మకం పోయిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ అన్నారు. మండలంలో సీహెచ్.ఎన్.అగ్రహారం, కొండుపాలెం, పాపయ్యపాలెం, పాపయ్యసంతపాలెం, అల్లిఖానుడుపాలెం, ఊడేరు, దిబ్బపాలెంలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాల దృష్ట్యా చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో జరిగాయని చెప్పారు. బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే మరో సారి సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, ఏపీఐడబ్ల్యూఏ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు పెదిశెట్టి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

82వ వార్డులో...

కార్పొరేటర్ మందపాటి సునీత జానకీరామరాజు ఆధ్వర్యంలో స్థానిక నర్సింగరావుపేట, దుర్గాలాడ్జి వీధి, చవితివీధిలో ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్, ఎంపీ బి.వి.సత్యవతిలు గడప గడపలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, ఎన్టీఆర్ ఆస్పత్రి డైరెక్టర్ జి.రామ్మూర్తి, పట్టణ కార్యదర్శి గైపూర్ రాజు, పార్టీ నాయకులు కూండ్రపు సత్తిబాబు, పలకా రాము, పలకా సత్యనారాయణ, కోన ఉమా, సాలాపు రమణ, కడిమిశెట్టి సతీష్, మహిళలు పాల్గొన్నారు.



నర్సింగరావుపేటలో ప్రచారం చేస్తున్న మలసాల భరత్‌కుమార్, ఎంపీ బి.వి.సత్యవతి, కార్పొరేటర్ మందపాటి సునీత జానకీరామరాజు

వారపు సంతలో విస్తృతంగా ప్రచారం

కశింకోట: స్థానిక వారపు సంతలో వైఎస్సార్‌సీపీ అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ గురువారం విస్తృతంగా ప్రచారం చేశారు. కూరగాయలు, సరుకులు, ఇతర దుకాణాల వద్దకు వెళ్లి వ్యాపారులతో మమేకమయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి చేస్తున్న కృషిని వివరించారు. పథకాలు అమలు కావాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే అందుబాటులో ఉండి సేలందిస్తానన్నారు. యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పనకు పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, బూడి ముత్యాలనాయుడును ఎంపీగా గెలిపించాలని కోరారు. పార్టీజిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



కశింకోట వారపు సంతలో కూరగాయల వ్యాపారులను కలిసి తనకు ఓటువేయాలని కోరుతున్న మలసాల భరత్‌కుమార్

మహిళా పక్షపాతి సీఎం వైఎస్ జగన్

తుమ్మపాల: ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల పేరుతో అందిస్తూ మహిళా పక్షపాతిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ సతీమణి మలసాల నివేదిత అన్నారు. పట్టణంలో పూల్‌బాగ్‌రోడ్డులో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ ఆధ్వర్యంలో గురువారం జరిగిన మహిళల ఆత్మీయ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సంక్షేమ సారథి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యేగా భరత్‌కుమార్‌ను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ మాట్లాడుతూ యువకుడైన మలసాల భరత్ కుమార్‌ను గెలిపిస్తే అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. పార్టీ జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కె.ఎం. నాయుడు మాట్లాడుతూ భరత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహిళలను అభ్యర్థించారు. డాక్టర్ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దుర్గా లక్ష్మి, నడుగట్ల మధు, శఠగోపం క్రాంతి కుమార్, శ్రీధరాల మనోజ్ కుమార్, తాతయ్యలు, పిల్లా రాజు, మున్నూరు శ్రీను అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



మహిళల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మలసాల నివేదిత

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యలమంచిలి రూరల్: నర్సింగబిల్లి 132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో విద్యుత్ లైన్ల నిర్వహణ కారణంగా షేకిళ్లపాలెం, కొక్కిరాపల్లి,పెదపల్లి గ్రామాల్లో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి, మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అనకాపల్లి డివిజన్ ఏపీఈపీడీసీఎల్ ఈఈ(ఆపరేషన్స్) కె.రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు.విద్యుత్ వినియోగదారులంతా ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

నేడు నాగులాపల్లిలో ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ప్రచారం

మునగపాక: మండలంలోని నాగులాపల్లిలో శుక్రవారం ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బహిరంగ సభ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

రాష్ట్రాభివృద్ధే సీఎం జగన్ ధ్యేయం

కశింకోట: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నవ రత్నా లు, ఇతర సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రోత్సాహంతో కశింకోటను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. కశింకోటలో గత ప్రభుత్వా లు 90 పక్కా గృహాలు నిర్మిస్తే, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సుమారు 800 గృహాలు మంజూరు చేశార న్నారు. ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌లను గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో 'ఫ్యాన్' గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీకి విజయం చేకూర్చాలని కోరారు. సమావేశంలో బాలికల స్కూలు కమిటీ చైర్మన్ యల్లపు శ్రీనివాసరావు, పార్టీ స్థానిక నాయకులు మారిశెట్టి శ్రీను, బలిజపల్లి అప్పలనాయుడు, గొంతిన నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు

తది దశకు రహదారి పనులు

కోటవురట్ల :మండలంలో పలు రోడ్లు బాగుపడ్డాయి. నర్సీపట్నం-రేవుపోలవరం రోడ్డు, జల్లూరు-రామచంద్రపాలెంరోడ్డు,అల్లువి య్యపాలెం రోడ్డు, అణుకు రహదారిని అభివృద్ధి చేశారు. కె.వెంకటాపురం రోడ్డుకు సంబంధించి సబ్‌స్టేషన్ నుంచి విశ్వనాథపురం జంక్షన్ వరకు రూ.2.60కోట్లతో అభివృద్ధి చేశారు. ప్రస్తుతంరహదారి నిర్మాణం చివరిదశకు చేరుకుంది.

అనకాపల్లి సినిమాలు

ప్రసన్న వదనం	: రాజా
లక్ష్మీకటాక్షం	: సత్యనారాయణస్క్రీన్-1
కింగ్‌డమ్‌ప్లానట్ అఫ్ ఏపీఈఎస్	: సత్యనారాయణస్క్రీన్-2
బాక్	: షిర్డిసాయి
ఆ ఒక్కటే అడక్కు	: పర్డిసాయి
ప్రతినిధి	: వెంకటేశ్వర
రత్నం	: శ్రీసత్య
కృష్ణమ్మ	: రామచంద్ర

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు గురువారం 1,183 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్ రకం	4,360	4,840
మొదటి రకం	3,890	4,750
రెండో రకం	3,800	4,470
మూడో రకం	3,400	3,730

రక్త నిల్వలు

అనకాపల్లి: ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 41 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఎ పాజిటివ్-6 యూనిట్లు, బి పాజిటివ్-15 యూనిట్లు, ఒ పాజిటివ్-16 యూనిట్లు, ఏబీ పాజిటివ్-4 యూనిట్ల శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్ బ్యాంకు టెక్నిషియన్ యు.లోకేష్ (ఫోన్ నంబర్ 9703619706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా గురువారం 356 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 298 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ (ఫోన్ నంబర్ 08924223595)ని సంప్రదించవచ్చు.

వైఎస్ జగన్‌ను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలి



గంటవానిపాలెంలో మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ

మునగపాక :

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి సీఎంగా ఆశీర్వదించాలని డీసీసీబీ మాజీ చైర్మన్ యు.సుకుమారవర్మ కోరారు. మండలంలోని గంటవానిపాలెంలో గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. అర్హులైన అందరికీ మేలు జరగాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి యలమంచిలి ఎమ్మెల్యేగా యు.వి.రమణమూర్తి రాజును, అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ,పార్టీ నేతలు అరిగా శ్రీనివాసరావు,నందారపు భాస్కరరావు, పల్లెల ప్రకాశరావు,కర్రి పెదబ్బాయి, బొడ్డేడ లిల్లి, పిల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. మునగపాక ఇందిరమ్మ కాలనీలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టి.సిరసపల్లిలో సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం రాత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించి, ఈవీఎంల వినియోగంపై అవగాహన కల్పించారు. మండల కేంద్రమైన మునగపాకలో వైఎస్సార్‌సీపీ మండల అధికార ప్రతినిధి ఆడారి కాశీబాబు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.



మునగపాక ఇందిరమ్మ కాలనీలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు



టి.సిరసపల్లిలో ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ ధనలక్ష్మి

రాంబిల్లి: మండలంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. గురువారం దిమిలి, హరిపురం, గోకివాడ, పెదకలవలాపల్లి, రాజుకోడూరు సహా పలు గ్రామాల్లో ప్రచారం జోరుగా సాగింది. దిమిలిలో వైఎస్సార్‌సీపీ నేత నగిరెడ్డి మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. హరిపురంలో ధూళి అప్పారావు(బుజ్జి), సూర్యచంద్ర ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. పెదకలవలాపల్లిలో యలమంచిలి కనకారావు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఏఎస్ఆర్ కాలనీలో..

యలమంచిలి: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరో సారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎంపీపీ బోదెపు గోవింద్, యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు యర్రయ్యదొర అన్నారు. స్థానిక ఏఎస్ఆర్ కాలనీలో గురువారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి. రమణమూర్తి రాజు, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని వారు కోరారు. చంద్రబాబునాయుడు పొరపాటున అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్నీ రద్దు అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు రాయి సతీష్, జోగా రమణ పాల్గొన్నారు.



మునగపాకలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధికార ప్రతినిధి కాశీబాబు



దిమిలిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హరిపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఏఎస్ఆర్ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ బోదెపు గోవింద్, బొద్దపు యర్రయ్యదొర

సకుటుంబ సంక్షేమం

- పేదల ప్రతి అవసరంలో నేనున్నానంటూ చేయూతనందించిన ప్రభుత్వం
- ఆరుగురున్న కుటుంబంలో ప్రతి ఒక్కరికీ అందిన మేలు
- ఇలాంటి ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదని లబ్ధిదారుల హర్షం

రెక్కాడితే గాని డొక్కాడని జీవితం మాది. పుట్టినప్పటి నుంచి కష్టాన్ని నమ్ముకుని జీవిస్తున్నాం. ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదల బతుకుల్లో మాత్రం మార్పు **రాలేదు.** పేదవాడిని గత ప్రభుత్వాలు ఓటర్‌గానే గుర్తిం**చాయి. ఓట్ల** పండగప్పుడే గత ప్రభుత్వాలు పేదలను పలకరిం**చేవి. కానీ** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అలా చేయలేదు. నిత్యం **పేదలతోనే** మమేకం అయి ఉంది. పేదల అభివృద్ధికి ఎంత చేయా**లో అంతా** చేస్తూ.. వారు నిశ్చింతగా బతికే అవకాశం కల్పించిం**ది. మా కుటుం**బం మొత్తం ఊపిరున్నంత వరకు ముఖ్యమంత్రి **వైఎస్ జగన్‌మో**హన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.. అని జీవీఎంసీ 83**వ వార్డు పరిధి భీమునిగుమ్మం ప్రాంతానికి చెందిన కటారి జగదీష్, కటారి వెంకటలక్ష్మి తెలిపారు. వారికి కుమార్, హేమంత్, రవితేజ అనే ముగ్గురు పిల్లలున్నారు. వారికి జరిగిన మేలును వారి మాటల్లోనే తెలుసుకుందాం** – అనకాపల్లి

కష్టంలో సుఖమై కంచంలో మెతుకై..



సీటు కవర్లు కుడుతున్న జగదీష్

అనకాపల్లి ఎన్టీఆర్ మైదానం వద్ద సుమారు 30 ఏళ్లుగా చెప్పులు కుడుతూ చాలీచాలని సంపాదనతో ఇంటిల్లిపాదీ బతుకుతున్నాం. కుటుంబాన్ని సాకడం చాలా కష్టంగా ఉండేది. అలాగే రోజులు దొర్లిస్తున్న సమయంలో దేవుడు పంపినట్లు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చింది. ఏ ప్రభుత్వం వస్తే ఏముంది.. మా పేదల బతుకులు ఇంతే అనుకున్నాం. కానీ ఎవరూ ఊహించనట్లు వచ్చిన తొలి నాళ్ల నుంచే మా లాంటి పేదలకు ఆసరాగా సంక్షేమ పథకాలు ప్రారంభించి ఆర్థిక ఊతం అందజేసింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. దాంతో నా ఒక్కడి రెక్కల కష్టం మీదే సాకాల్సిన నా కుటుంబానికి మరో భుజం తోడైనట్లు అనిపించింది. బతుకు బండి సాఫీగా సాగిపోతోంది. ఇంత కాలం ఏ ప్రభుత్వం అందజేయని పథకాలు నా ఇంటి తలుపు తట్టాయి. నిజంగా అప్పుడు అనిపించింది.. నేను.. నా కుటుంబం కూడా ఇక భయం లేకుండా బతికేయగలమని.. ఆ పథకాలు మా బతుకుల స్థాయిని మరింత పెంచాయి. చర్మకారుల పథకంలో భాగంగా ప్రతి నెల ప్రభుత్వం నాకు రూ.3 వేల పింఛన్ అందజేస్తోంది. 1వ తేదీ తెల్లవారుజామునే వలంటీర్ ఇంటికొచ్చి పింఛన్ అందించేవారు. నా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు బ్యాంక్ ద్వారా ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం చేసింది. ఇప్పుడు నేను వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకున్నాను. నేను ఇప్పటి వరకు రూ.1,44,000 పింఛన్ అందుకున్నాను. నాకు ఆటో ఉండటం వల్ల వాహనమిత్ర పథకం ద్వారా ఏడాదికి రూ.10 వేలు కూడా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందజేస్తోంది.

అందరికీ మేలు.. : నా భార్య వెంకటలక్ష్మి జగనన్న చేదోడు సాయంతో కుట్టుమిషన్ కొనుగోలు చేసుకుని దుస్తులు కుడుతూ కుటుంబానికి ఆసరాగా నిలిచింది. ఆమెకి కూడా ప్రభుత్వం నాలుగు సంవత్సరాలుగా రూ.40 వేలు చేదోడు నిధులు అందజేసి ఆసరా కల్పించింది. మా పెద్ద కుమారుడు కుమార్‌కి జగనన్న వసతి దీవెన, సున్నా వడ్డీ వచ్చాయి. అమ్మఒడి కింద రూ.42 వేలు నేరుగా బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. మా పెద్ద కుమారుడు కుమార్ దువ్వాడ విజ్ఞాన్ కళాశాలలో ఇంజినీరింగ్‌లో (ఈసీఈ) కోర్సులో చేరినప్పుడు ఎలా చదివించాలా? అని బెంగ పడ్డాను. సీఎం జగన్ ప్రభుత్వం వసతి దీవెన, విద్యా దీవెన

పథకాల తాలూకు నగదు నా భార్య ఖాతాలో జమ చేసి ఆదుకుంది. దాంతో మా అబ్బాయి చదువు గురించి నాలో ఉన్న భయం తొలగిపోయింది. ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా మా పెద్ద కుమారుడు ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. ఇప్పుడు బెంగళూరులో బ్యాంకు కోచింగ్ తీసుకుంటున్నాడు. రెండో కుమారుడు హేమంత్ ఇంటర్ చదువుతున్న సమయంలో (2021–22) అమ్మఒడి వచ్చింది. ఇంటర్ పూర్తయ్యాక బెంగళూరులోని ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూనే కరస్పాండెంట్‌గా డిగ్రీ చదువుతున్నాడు. కంపెనీలో నెలకు రూ.30 వేలు జీతం వస్తోందంటే అది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చలవే. నా మూడో కుమారుడు రవితేజ అనకాపల్లి సాయికుల్వంత్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ ఏడాది అమ్మఒడి రూ.13 వేలు వచ్చింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి నా కుటుంబం ఎప్పుడూ రుణపడి ఉంటుంది.

ఇలా కుటుంబంలో ప్రతి ఒక్కరికి మేలు చేసిన ప్రభుత్వం గతంలో ఏదైనా ఉందా? అని దివిటీ పెట్టి వెదికినా కనిపించదు. ఇలా మా ఇంటిల్లిపాదికి సాయమందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 63 ఏళ్ల నా తల్లి కటారి సత్యవతికి కూడా వృద్ధాప్య పింఛన్ అందజేస్తోంది. మాకు జగనన్న ఇల్లు కూడా వచ్చింది. ఇంతలా ఆదుకున్న ప్రభుత్వానికి మేము ఏమిచ్చి రుణం తీర్చుకోగలం.. మేమే కాదు ఈ రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం వచ్చాక మాలాంటి కుటుంబాలు ఎన్నో చెప్పలేనన్ని మేళ్లు పొందాయి.. పేదల కోసమే జగనన్న పుట్టాడేమో అనిపిస్తుంది ఆయన పాలన చూస్తుంటే.





చదువుకుంటున్న రవితేజ, హేమంత్



కంప్యూటర్‌లో ఆన్‌లైన్ వర్క్ చేసుకుంటున్న కటారి కుమార్



ఇంటి వద్దే మిషన్ కుడుతున్న వెంకటలక్ష్మి

నాడు వెతలు... నేడు వెలుగులు

పట్నం సోయగం





యలమంచిలిలో పూర్తయిన రైల్వే వంతెన



సోమలింగపాలెంలో అర్బన్ హెల్త్ సెంటర్

మేజర్ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయిన యలమంచిలిని గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గాలికొదిలేసింది. పాలకుల నిర్లక్ష్యం కారణంగా పట్టణ ప్రజలు ఎటువంటి మౌలిక సదుపాయాలకు నోచుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులతో పట్టణం రూపురేఖలు మారిపోయాయి. యలమంచిలి పట్టణంలోనే కాకుండా విలీన గ్రామాల్లో కూడా రోడ్లు, డ్రెయినేజీలు, వీధి దీపాలు, జగనన్న కాలనీలు, అర్బన్ హెల్త్ సెంటర్లు వంటి సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి.

వైఎస్సార్‌సీపీ హయాంలో ఘనంగా పట్టణాభివృద్ధి

మెరుగుపడ్డ మౌలిక వసతులు

ఎమ్మెల్యే కన్నబాబు కృషితో తీరిన తాగునీటి కష్టాలు

రూ.కోట్లాది అభివృద్ధి పనులు

యలమంచిలి : పట్టణ ప్రజలకు ఎప్పటి నుంచో సమస్యగా మారిన యలమంచిలి ఫ్లైవర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను అప్పటి మహానేత వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేశారు. తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో ఇవ్వకుండా తాత్సారం చేయడంతో వంతెన నిర్మాణపు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే యు.వి రమణమూర్తి రాజు చొరవ తీసుకుని వంతెన సమస్యను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించారు. మిగులు పనులను త్వరితగతిన పూర్తి చేసి వంతెన ప్రారంభించి ప్రజల రాకపోకలకు మార్గం సుగమం చేశారు.

ప్రజావైద్యం..ప్రజల చెంతకు...

తులసీనగర్‌లో రూ.2 కోట్ల రూపాయలతో అత్యాధునిక సౌకర్యాలతో ప్రజలకు అన్ని రకాల వ్యాధులకు సకాలంలో వైద్యం అందించే విధంగా ప్రభుత్వం నూతన సీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను నిర్మించింది. దీంతో ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలను విస్తరించింది.

అర్బన్ హెల్త్ సెంటర్లు

పట్టణం పరిధిలో ఉన్న విలీన గ్రామాలైన సోమలింగపాలెం, పెదపల్లి గ్రామాల్లో 2 కోట్ల రూపాయలతో అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మించి, అవసరమైన సిబ్బందిని నియమించడంతో పాటు, మందులు కూడా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

ఇంటింటికీ 'జల' ధారలు

గతంలో యలమంచిలి **పట్టణా**నికి ఎస్.రాయవరం **మం**డలం సోముదేవుని**పల్లి** వద్ద ఉన్న వరహాన**ది** రిజర్వాయర్ నుంచి పైపుల ద్వారా సుమారు 30 కిలోమీటర్ల దూరం నుంచి ప్రజలకు తాగునీటిని అందిం**చే**వారు. అక్కడ ఏ సమస్య **తలె**త్తినా పట్టణంలో ప్రజ**లకు తాగు**నీరు అందేది కాదు. ప్రస్తు**తం వైఎస్సార్సీపీ** ప్రభుత్వంలో ఎమ్మెల్యే చొరవ తీసుకొని రూ.102 కోట్లతో పట్టణంలో భారీ మంచి నీటి పథకం ద్వారా ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందించే ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి.

మురుగునీటి సమస్యకు చెక్

పట్టణంలో మురుగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వంలో అమృత్ 2లో భాగంగా రూ.40 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అన్ని వీధుల్లో డ్రెయినేజీలు, కల్వర్టులు, సీసీ రోడ్లు నిర్మాణం జరిగింది.

ప్రతి కుటుంబానికి సొంతింటి కల నెరవేరేలా...

పట్టణంలో యర్రవరం వద్ద 432 టిడ్కో గృహాలను ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి అధునాతనమైన సౌకర్యాలు కల్పించింది. జాతీయ రహదారి పక్కనే రూ.లక్షలు విలువ చేసే స్థలాల్లో నిర్మించి పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడం జరిగింది. యలమంచిలి పట్టణంలో విలీన గ్రామాల్లో కూడా జగనన్న కాలనీల ద్వారా పేదలకు ఇళ్లు మంజూరు చేయడం జరిగింది.

స్టేషన్ రోడ్డు విస్తరణ

స్టేషన్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రూ.4 కోట్లతో రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంతో పాటు రోడ్డు మధ్యలో ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసి మొక్కలు నాటడం జరిగింది. అలాగే ఇరువైపులా కల్వర్టుల నిర్మాణం, విద్యుద్దీపాలు ఏర్పాటు చేసింది.

రైతుల కోసం అగ్రి ల్యాబ్

నియోజకవర్గంలో రైతులు నాసిరకం విత్తనాలతో మోసపోకుండా విత్తన పరిశోధన కేంద్రాన్ని అగ్రి టెస్టింగ్ ల్యాబ్, ఆక్వా కల్చర్ పరిశోధన కేంద్రాన్ని పట్టణంలో రామ్‌నగర్‌లో సుమారు రూ.80 లక్షలతో ప్రభుత్వం నిర్మించింది. నాలుగు మండలాల రైతులు వ్యవసాయ పరిశోధన కేంద్రాల ద్వారా ఎప్పటికప్పుడు తమకు అవసరమైన సేవలు పొందుతున్నారు.

ఆహ్లాదకరంగా పార్కులు

పట్టణ నడిబొడ్డులో ఉన్న కొమ్మాయిగుండం చెరువు, ద్వారకానగర్‌లో త్రిమూర్తులు స్వామి వారు గుడి **వద్ద** ఉన్న చెరువును రూ.2 కోట్లతో ఆధునీకీకరించి **పట్ట**ణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో **పా**ర్కులను అందంగా నిర్మాణం చేపట్టారు. ఉద**యం**, సాయంత్రం వేళల్లో ప్రజలకు ఉపయుక్తంగా **వా**కింగ్ ట్రాక్ నిర్మాణం, వాటిలో ఓపెన్ జిమ్‌లు, పిల్ల**లకు ఆ**ట వస్తువులను ఏర్పాటు చేయడం జరిగింది.



రామ్‌నగర్ హైవే వద్ద నూతనంగా నిర్మించిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్



పట్టణంలో కొమ్మాయిగుండం చెరువును అభివృద్ధి



యలమంచిలిలో పేదలకు నిర్మించి ఇచ్చిన టిడ్కో ఇళ్లు

వైఎస్సార్‌సీపీ హయాంలో పట్టణాభివృద్ధి ఇలా...

- ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీటిని అందించేందుకు రూ.102 కోట్లతో భారీ మంచినీటి పథకం పనులు
- రూ. 40 కోట్లతో అండర్ గ్రౌండ్ శాశ్వత మురుగునీటి సమస్య పరిష్కారానికి అమృత్.2 ద్వారా ప్రణాళిక.
- రూ.35 కోట్లతో యలమంచిలి ఫ్లైవర్ నిర్మాణం పూర్తి
- రూ.2 కోట్లతో తులసీనగర్‌లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్
- పెదపల్లి, సోమలింగపాలెంలో రూ.2 కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణం.
- రూ.80 లక్షలతో అగ్రి టెస్టింగ్ ల్యాబ్ నిర్మాణం
- రూ 2 కోట్లతో పట్టణంలో కొమ్మాయిగుండం, సన్యాసమ్మ చెరువు ఆధునికీకరణ
- గడప గడపకు మన ప్రభుత్వంలో రూ.4 కోట్లతో సీసీ రోడ్లు, కల్వర్టులు, డ్రెయినేజీల నిర్మాణం
- నాడు–నేడులో తులసీనగర్ బాలికోన్నత పాఠశాలను బాలికల కళాశాలగా అప్‌గ్రేడ్. కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తులసీనగర్‌లో బాలికల ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం
- రూ.4 కోట్లతో రైల్వేస్టేషన్ రోడ్డు విస్తరణ పనులు పూర్తి

ఎన్టీఆర్ వేవ్‌తో ఐదుసార్లు..




రెడ్డి సత్యనారాయణ

మాడుగుల రూరల్: మాడుగుల నియోజకవర్గం నుంచి వరుసగా ఐదు సార్లు శాసన సభ్యునిగా గెలుపొందారు రెడ్డి సత్యనారాయణ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన మాడుగుల సమితి పరిధిలో గల చీడికాడ మండలం పెదగోగాడ అనే కుగ్రామంలో జన్మించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఎన్టీఆర్ పిలుపు మేరకు 1983లో ఉద్యోగానికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారాడ గ్రామానికి చెందిన అల్లు భానుమతి మాడుగుల అభ్యర్థిగా నామినేషన్ వేసినా అప్పట్లో ఓటరు జాబితాలో ఆమె పేరు లేకపోవడం వల్ల ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ఆమెకు డమ్మీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రెడ్డి సత్యనారాయణకు టీడీపీ సకాలంలో బీ ఫారం ఇవ్వకపోవడంతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెసు పార్టీ అభ్యర్థి వారాడ నారాయణమూర్తి (బొడ్డు నారాయణమూర్తి) మీద 16,882 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. దీంతో ఆయన దశ తిరిగింది. ఆ తర్వాత ఆయన 1985, 1989 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. 1989లో ఎన్టీఆర్ మంత్రి వర్గంలో పాడి పరిశ్రమ, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ మంత్రిగా కూడా పని చేశారు. తర్వాత 1994, 1999 ఎన్నికల్లో కూడా గెలిచారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యునిగా పనిచేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందినా ఆయన ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించారు. సామాన్య జీవితం గడిపారు. బస్సు లేదా ద్విచక్ర వాహనం మీదే తిరిగేవారు. ప్రస్తుతం రెడ్డి సత్యనారాయణ వయస్సు 93 సంవత్సరాలు. ఆయన చీడికాడ మండలం పెదగోగాడలో కుటుంబ సభ్యులతో నివసిస్తున్నారు.

గోవాడ చక్కెర... పచ్చని గ్రామాల పట్టుచీర

జిల్లాకే మకుటాయమానమైన ఏకైక ప్రభుత్వ చక్కెర కర్మాగారం.. రైతులు వరదాయనిగా పంచ నదులు, ఆధ్యాత్మిక పరిమళాలు పంచుతున్న పురాతన దేవాలయాలు... విద్యా సుగంధం వెదజల్లుతున్న విద్యాలయాలు... ఇదీ చోడవరం ముఖచిత్రం.. పూర్తిగా వ్యవసాయాధిరత ప్రాంతమైన చోడవరం నియోజకవర్గం అల్లూరు మన్యానికి విశాఖ నగరానికి మధ్య ముఖ్య పట్టణ కేంద్రంగా ప్రత్యేకత సంతరించుకుంది.




గోవాడ చక్కెర కర్మాగారం

చోడవరం: చోళరాజుల పాలించిన ప్రాంతం ఇది. పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఇక్కడి ప్రజల జీవనం సాగుతోంది. ఈ నియోజకవర్గంలో 80 శాతం మంది రైతులే ఉన్నారు. స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంతోపాటు ప్రాచీన దేవాలయాలు ఉండటంతో చోడవరం ఒక పుణ్యక్షేత్రంగా భాసిల్లుతోంది. స్వాతంత్ర్య పోరాట ఉద్యమంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చోడవరం మండలం తిమ్మన్నపాలెంలో జన్మించారు. ఇదే ఊరు సీతారామరాజు తల్లి పుట్టినిల్లు. అల్లూరి స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీజీ ఉద్యమంలో అనేక మంది ఈ ప్రాంత వాసులు పాల్గొన్నారు.



రాజకీయ పోరు



చోడవరం నియోజకవర్గంలో మొదట్నుంచీ **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఇక్కడ గెలిచారు. కందర్ప రామేషం, వేచ**లపు పాలవెల్లి, అర్జాపురం శాస్త్రి ప్రాతినిధ్యం వహించారు. 1983లో టీడీపీ ఆవిర్భవించిన తర్వాత ఆ పార్టీకి కంచుకోటగా మారింది. తొమ్మిది సార్లు ఎన్నికల్లో ఆరుసార్లు టీడీపీ అభ్యర్థులే ఇక్కడ గెలిచారు. మూడుసార్లు గూనూరు ఎర్రునాయుడు (మిలట్రీ), ఒక సారి గంటా శ్రీనివాసరావు, రెండు సార్లు కేఎస్ఎన్ఎస్ రాజు, కాంగ్రెస్ పార్టీ నుంచి బలిరెడ్డి సత్యారావు రెండు సార్లు గెలుపొందారు. నియోజకవర్గ చరిత్రలోనే వైఎస్సార్‌సీపీ నుంచి కరణం ధర్మశ్రీ 2019లో 28,500 ఓట్ల మెజార్టీతో గెలిచారు, అత్యధికంగా 90 వేలకు పైగా కాపు ఓటర్లు ఉన్నారు. ఆ తర్వాత మేజర్ కులాలుగా ఎస్సీ, యాదవులు, వెలమ ఉన్నాయి. గతంలో కులాలు కంటే పార్టీలకే బలాబలాలు ఉండేవి. అందుకే వెలమ సామాజిక వర్గానికి చెందిన మిలట్రీ నాయుడు మూడు సార్లు టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999 తర్వాత కుల ప్రభావం ఎక్కువ చూపడంతో కాపు కులస్తులైన బలిరెడ్డి సత్యారావు, గంటా శ్రీనివాసరావు, కరణం ధర్మశ్రీ గెలుపొందారు. ఈ దఫా ఎన్నికల్లోనూ కుల ప్రభావం ఎక్కువగా చూపే అవకాశం ఉంది.



ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



మాజీ ఎమ్మెల్యే రాజు

ఓటర్ల వివరాలు

మొత్తం ఓటర్లు	:	2,17,484
పురుషులు	:	1,05,614
స్త్రీలు	:	1,11,863
ఇతరులు	:	7



- 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీపై టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు 942 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.
- 2019 ఎన్నికల్లో.. టీడీపీ అభ్యర్థి రాజుపై వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ 28,637 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.
- 2009లో ప్రజారాజ్యం, కాంగ్రెస్ పార్టీల నుంచి కాపు కులానికి చెందిన అభ్యర్థులు నిలబడగా, టీడీపీ అభ్యర్థి రాజు 1,128 ఓట్లతో గెలుపొందారు.

నియోజకవర్గ స్వరూపం

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనే చోడవరం నియోజకవర్గం ఉండేది. అప్పట్లో చోడవరం, కె.కోటపాడు సమితులు చోడవరం నియోజకవర్గంలో ఉండేవి. రాష్ట్రం విడిపోయి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడ్డాక చోడవరం తోపాటు ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో గొంప గ్రామం పేరుతో గొంప నియోజకవర్గంగా కొంత కాలం ఉంది. 2009లో పునర్విభజన తర్వాత చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాలు కలిపి చోడవరం నియోజకవర్గంగా ఏర్పడింది. అనకాపల్లి, నర్సీపట్నం, మాడుగుల, పెందుర్తి, పాడేరు నియోజకవర్గాలు సరి హద్దులుగా ఉన్నాయి.

నియోజకవర్గం ప్రత్యేకతలు

- బ్రిటిషు లెఫ్టినెంట్ గవర్నర్ హార్డింజ్ ఈ ప్రాంతంలో పన్నులు వసూలు చేయడానికి వచ్చినప్పుడు ఆయన విశ్రాంతి కోసం నిర్మించిన రెస్ట్ హౌస్ ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉంది.
- ఇక్కడ రాష్ట్రంలో అతిపెద్ద సహకార చక్కెర కర్మాగారం గోవాడలో ఉంది. 24 వేల మంది చెరకు రైతులు సభ్యులుగా ఉన్నారు.
- శారదా, పెద్దేరు, బొడ్డేరు, తాచేరు, సర్పా నదులు చోడవరం నియోజకవర్గం మీదుగా ప్రవహిస్తున్నాయి.
- కాణిపాకం తర్వాత రాష్ట్రంలో 250 ఏళ్ల నాటి స్వయంభూ విఘ్నేశ్వర స్వామి ఆలయం చోడవరంలోనే ఉంది.
- చోళ్లరాజు కాలంలో నిర్మించిన ప్రాచీన స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయం, గోశాల ఉంది.
- వడ్డాదిలో కొండపై ఎంతో ప్రాచీన వేంకటేశ్వర స్వామి ఆలయం ఉంది.
- 10 వేల ఎకరాలకు సాగునీరందించే కల్యాణపులోవ రిజర్వాయరు ఉంది.
- మహాశివరాత్రి రోజున పవిత్ర స్నానాలు ఆచరించే పోతురాజుబాబు కల్యాణపులోవ రావికమతంలో ఉంది.
- చోడవరం, మాడుగుల నియోజకవర్గాలకు ప్రధాన ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్, వృత్తి నైపుణ్య సంస్థ, డిగ్రీ, పీజీ కాలేజీలన్నీ ఇక్కడే ఉన్నాయి.

బలంగా అధికార పార్టీ

సంక్షేమ పాలనలో అధికార పార్టీ గ్రామగ్రామాన బలంగా వేళ్లూనుకుంది. అందరితో ఎంతో సౌమ్యంగా ఉండే ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. వారితో మమేకమై సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో చొరవ చూపుతున్నారు. దాంతో పార్టీకి మరింత ఆదరణ పెరుగుతోంది. ఇందుకు భిన్నంగా వర్గపోరులో నలిగిపోతున్న టీడీపీలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్‌రాజు నాలుగేళ్లుగా ప్రజలకు దూరమయ్యారు. పదవి యావతో ఎన్నికల సమయంలో ప్రత్యక్షమయ్యారని అపవాదు ఉంది. నిత్యం ప్రజలతో ఉండే ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాతయ్యబాబు, గూనూరు మల్లునాయుడు టికెట్ రాలేదన్న అసంతృప్తితో రగిలిపోతున్నారు.

Published and Printed by, V. Murali on behalf of Jagati Publications Limited, Published at D. No. 49-5-9, Lalitha Nagar, Beside Daliraju Super Market, Visakhapatnam - 530 016, Printed at Jagati Publications Limited, Survey No. 86/10, Madhurwada Village, Visakhapatnam MCV Limits, Visakhapatnam District; Editor: V Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0891-2715202-05, Fax No. 0891-2715205, RNI Regn No. APTEL/2008/23803.